ఉత్తమ సేవలు అందించాలి : కలెక్టర్

కలెక్టరేట్, ఏప్రిల్ 9: జిల్లాలోని ఏవోలు, ఏఈవోలు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ధాన్యం సేకరణ, తేమ శాతం గుర్తింపు, టోకెన్ల పంపిణీ, క్రాప్ బుక్కింగ్, మట్టి నమూనాల సేకరణ, విత్తనాల సేకరణ రైతు బీమా పీఎం కిసాన్ తదితర అంశాలపై జిల్లాలోని ఏవోలు, ఏఈవోలతో జిల్లా సమీకృత కార్యాలయం సమయంలో కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం, శిక్షణ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పంట కోతలు పూర్తి అయిన రైతులకు టోకెన్లు అందజేయాలన్నారు. దానికి అనుగుణంగా ధాన్యాన్ని తేమ శాతం గుర్తించి కొనుగోలు చేయాలని ఆదేశించారు. పక్కా ప్రణాళిక ప్రకారం పనులు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జునరావు, జిల్లాలోని ఏవోలు పాల్గొన్నారు.

బార్ అధ్యక్ష స్థానానికి పోటాపోటీ

- అభ్యర్థులకు సమానంగా పోలైన ఓట్లు
- రాష్ట్ర బార్ కౌన్సిల్‌దే తుది నిర్ణయం

వేములవాడ, ఏప్రిల్ 9 : వేములవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గానికి ఎన్నికలు బుధవారం నిర్వహించగా అధ్యక్ష స్థానానికి పోటాపోటీ నెలకొంది. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన గోపికృష్ణ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. వేములవాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు 99 మంది ఓటర్లు ఉండగా, 96 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. దీనిలో అధ్యక్షస్థానానికి పోటీలో ఉనన గుడిసె సదానందంకు 48, గుండ రవికి 48 ఓట్లు ఇద్దరికి సమానంగా రావడంతో అధ్యక్ష స్థానం ఎన్నికటై అయిందని తెలిపారు. ఇక అధ్యక్ష స్థానం ఎన్నికపై రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు సమాచారం అందించి తుది నిర్ణయం గురువారం వెల్లడిస్తామని తెలిపారు. ఇక ఉపాధ్యక్షుడిగా కటకం జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం సత్యనారాయణ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా సంపత్ గౌడ్, కల్చరల్, క్రీడల కార్యదర్శిగా గుజ్జ మనోహర్, గ్రంథాలయ కార్యదర్శిగా పంపరి శంకర్, కోశాధికారిగా బీ మహేందర్, మహిళా ప్రతినిధిగా జక్కుల పద్మ, సీనియర్ ఈసీ మెంబర్లుగా అన్నపూర్ణ, కనపర్తి రాజశేఖర్, కే శ్రీనివాస్, జూనియర్ ఈసీ మెంబర్లుగా యామ తిరుపతి, బూర సరిత, మహేశ్ ఎన్నికయ్యారని ఆయన తెలిపారు.

కేంద్రం పేదల నడ్డి విరుస్తోంది

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నాయకులు

వేములవాడ, ఏప్రిల్ 9: కేంద్ర ప్రభుత్వం పెట్రో ఉత్పత్తులపై సుంకాలు విధిస్తూ పేద ప్రజల నడ్డి విరుస్తోందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు అన్నారు. వంటగ్యాస్ సిలిండర్లపై ధరలు పెంచడానికి నిరసిస్తూ బుధవారం వేములవాడ మూలవాగు వంతెనపై నిరసన వ్యక్తం చేశారు. పెంచిన ధరలను వెంటనే వెనక్కి తీసుక్కోవాలని, లేకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీపీఐ కార్యదర్శి గాజుల పోశెట్టి, నాయకులు ఎల్ల దేవరాజ్, పండుగ పోచమల్లు, మల్లయ్య, శేఖర్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా గడప మురళీధర్, S/o. లక్ష్మన్, R/o. రెడ్డివాడ, రాజన్న సిరిసిల్ల టౌన్ & జిల్లా గారు మార్టిగేజ్ లోను నిమిత్తము రాజన్న సిరిసిల్ల టౌన్ & జిల్లాలోని రెడ్డివాడలో 298.62 చ.గ.లలో నిర్మితమైన ఇల్లు నెం. 4-4-116/1 గల దానిని "INDUSIND BANK LTD", కరీంనగర్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ ఇట్టి ఇంటి ప్లాటును గడప మురళీధర్ గారు గడప లక్ష్మన్ S/o. వెంకటి, R/o. రెడ్డివాడ, సిరిసిల్ల గారి నుండి రిజిస్ట్రర్డ్ గిఫ్ట్‌డీడ్ నెం. 4820/2018 ద్వారా పొందినారు. (దీనికి సవరణ దస్తావేజు నెం. 2570/2025) తనఖా పెడుతున్న ప్రాపర్టీకి హద్దులు తూర్పు: 12 ఫీట్ల దారి, గడప శ్రీనివాస్ గారి ఇల్లు నెం. 4-4-117 & గడప లక్ష్మన్ గారి ఇల్లు నెం. 4-4-116, పడమర: మదుపు రాజిరెడ్డి గారి ఇల్లు నెం. 4-3-79, ఉత్తరం: గడప లక్ష్మణ్ గారి కాలీస్థలం మరియు హనీనా గారి ఇల్లు నెం. 4-3-59, దక్షిణం: కాలీస్థలం & గడప సత్యనారాయణ గారి ఇల్లు నెం. 4-4-115 మరియు గడప లక్ష్మణ్ గారి ఇల్లు నెం. 4-4-116, కావున పై లోను వ్యవహారానికి సంబంధించి ఎవరికైన అభ్యంతరములు ఉన్నయెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో ఇండసిండ్ బ్యాంక్ లి॥, కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రోసీడుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్** అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ మునకరంపుర, కరీంనగర్. **సెల్: 9666077777, 9141499999.**

ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి

కోనరావుపేట, ఏప్రిల్ 9 : ప్రమాదవశాత్తు ట్రాక్టర్ క్రింద పడి డ్రైవర్ మృతి చెందిన ఘటన మండలంలోని ధర్మారంలో జరిగింది. గ్రామానికి చెందిన మల్యాల దేవయ్య (48) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఓ రైతుకు చెందిన ధాన్యం ట్రాక్టర్‌లో తీసుకొచ్చేందుకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ ఆన్ చేసి ఉంచి కిందకు దిగాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ ముందుకెళ్తుండ డంతో దేవయ్య ట్రాక్టర్‌ను ఆపే ప్రయత్నం చేయగా, ప్రమాదవశాత్తు కాలు జారీ ట్రాక్టర్ క్రింద పడిపోయాడు. ట్రాక్టర్ తలపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని కరీంనగర్‌కు తరలించాలని సూచించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య దేవవ్వ, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. దేవయ్య మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం అందించించినట్లు తెలిపారు.

'రైతు మహోత్సవం' సద్వినియోగం చేసుకోవాలి

రుద్రంగి, ఏప్రిల్ 9: రైతుల వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంతో పాటు నూతన అవిష్కరణలకు హైదరా బాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు తెలంగాణ రైతు మహోత్సవంలో భాగంగా వ్యవసాయ ప్రదర్శనలో రైతులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని బుధ వారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతు మహోత్సవంలో ఆధునిక యంత్రాల ప్రదర్శన, మార్కెటింగ్ శాఖ పోత్సాహకాలు, డిమాండ్ ఉన్న పంటల వివరాలు, ప్రణాళిక బద్ధంగా పంటల సాగుబడి, సబ్సిడీలు, లోన్లపై సమాచారం అందించనున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

HOUSE FOR SALE

★కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును, కరీంనగర్ విద్యానగర్ పురి రోడ్ నెం-1 లోని ఆర్యన్ హాస్పిటల్ వెనుక బిల్డింగ్ 4 గుంటలు అమ్మబడును. Cont: ఆర్యన్ హాస్పిటల్ నందు సంప్రదించగలరు.
NTK-337576

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కేటీఆర్‌కు శ్రీరాముడి చిత్రపటాన్ని బహూకరిస్తున్న భక్తులు

కోనరావుపేట: రాములోరి ఆలయంలో చల్మెడ కుటుంబసభ్యులతో కేటీఆర్

సిరిసిల్ల టౌన్ : పూజలో కేటీఆర్

సిరిసిల్లలో కేటీఆర్

- తెలంగాణ భవన్‌లో హనుమాన్ పూజకు హాజరు
- గంభీరావుపేటలోని పెద్దమ్మ తల్లి గుడి, మల్కపేట సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు

కోనరావుపేట/ గంభీరావుపేట, ఏప్రిల్ 9: సిరిసిల్ల నియోజకవర్గంలో బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పర్యటించారు. పలు ఆలయాల్లో పూజలు చేశారు. తొలుత జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన హనుమాన్ పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్ బండ-2 కట్టపై మాజీ న్యాయ శాఖ మంత్రి చల్మెడ ఆనందరావు నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన కేటీఆర్‌కు వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు స్వామివారి కండువా కప్పి సత్కరించారు. అనంతరం చల్మెడ కుటుంబ సభ్యులతో పాటు పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులను ఆప్యాయంగా పలకరించారు. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ, రాఘవరెడ్డి, జిల్లా సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్ విండో చైర్మన్లు సంకినేని రామ్మోహన్‌రావు, నర్సయ్య, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ఆరె లత మహేందర్ తదితరులుఉ పాల్గొన్నారు.

సిరిసిల్ల టౌన్ : భిక్ష చేస్తున్న దీక్షదారులు

పెద్దమ్మ తల్లి ఆలయంలో ..

పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కోరుకున్నారు. గంభీరావుపేటలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పెద్దమ్మ-పెద్దిరాజుల కల్యాణ మహోత్సవానికి కేటీఆర్ హాజరయ్యారు. అమ్మవారి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి కట్న కానుకలు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కేటీఆర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, నేతలు దయాకర్ రావు, గంధ్యాడపు రాజు, వెంకటియాదవ్, రాజిరెడ్డి, రాజారాం, సంఘ సభ్యులు నాగారపు దేవేందర్, కర్నాల శ్రీనివాస్, శివయ్య, సంజీవ్, శ్రీశైలం, పిట్ల బాబు ఉన్నారు.

యాసంగి ధాన్యాన్ని సేకరించాలి : అదనపు కలెక్టర్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భీమ్యానాయక్

కలెక్టరేట్, ఏప్రిల్ 9: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతుల నుంచి యాసంగి ధాన్యాన్ని సేకరించాలని అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లర్ బ్యాంక్ గ్యారెంటీ తదితర అంశాలపై జిల్లాలోని రైస్ మిల్లర్లు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయంలో బుధవారం రాత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని రైతులకు ఇబ్బంది కలగకుండా యాసంగి ధాన్యాన్ని సేకరించాలని, ఈ మేరకు అన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. బ్యాంకు గ్యారంటీ ఇచ్చిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం కేటాయించాలని స్పష్టం చేశారు. మిల్లర్లు ముందుకు రాకపోతే రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించి ప్రభుత్వ గోదాంలో నిల్వ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మొత్తం 241 కొనుగోడు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమీక్ష సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, మేనేజర్ రజిత, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

వివాదాల పరిష్కారానికి ఫ్యామిలీ కౌన్సెలింగ్

నేత కార్మికులకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సైకాలజిస్ట్ పున్నం చందర్

కలెక్టరేట్, ఏప్రిల్ 9 : భార్యాభర్తల మధ్య వివాదాల పరిష్కారం కోసం ఫ్యామిలీ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సైకాలజిస్టు కే పున్నంచందర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ సాధారణ వైద్యశాలలోని మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నెహ్రూనగర్‌లోని కార్మికులకు ప్రముఖ సైకాలజిస్ట్ కే పున్నం చందర్ మనోవికాస సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పున్నంచందర్ మాట్లాడుతూ, భార్యాభర్తల మధ్య వివాదాల పరిష్కారం కోసం మైండ్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రతి రోజూ ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న మనస్పర్థలే భార్యాభర్తల మధ్య వివాదాలకు కారణమన్నారు. ఒకరిపై ఒకరికి గల అపనమ్మకంతోనే వివాదాలు పెద్దగా మారుతున్నాయని తెలిపారు. తద్వారా నిత్యం కలహాల కాపురాలుగా, మనశ్శాంతి కరువై అనేక దురలవాట్లకు నెలవు అవుతున్నాయన్నారు. సానుకూల దృక్పథంతో ఒకరికొకరు అర్థం చేసుకుంటే వివాదాలకు తావే ఉండదని తెలిపారు. ప్రతిరోజూ మైండ్ కేర్ సెంటర్ ద్వారా కార్మికులకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని తెలుపుతూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ సెంటర్ సిబ్బంది కొండ ఉమ, వేముల అన్నపూర్ణ, రాపెల్లి లత, బూర శ్రీమతి, కిమ్స్ కళాశాల విద్యార్థులు జీ పద్మ , జీ పూజిత, వీ సుస్మిత, నాగుల వందన, జే అనుపమ అంజనీ, డీ మానస కార్మికులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

వేములవాడ, ఏప్రిల్ 9 : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ అధికారిని సౌందర్య సూచించారు. బుధవారం వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవంలో పాల్గొని మాట్లాడారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రిపాలు పట్టించాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, అంగన్వాడి టీచర్ మంజుల, తదితరులు ఉన్నారు.

బోయినపల్లి, ఏప్రిల్ 9: మండల విలాసాగర్ నాలుగో అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సీడీపీవో సౌందర్య ఆదేశాల మేరకు మంగళవారం పోషణ పక్షం దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు, గర్భిణీ, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని, ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, టీచర్ వజ్రమ్మ పాల్గొన్నారు.

పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

రజతోత్సవ సభ పోస్టర్ విడుదల

బోయినపల్లి,ఏప్రిల్9: ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సూచించారు. మంగళవారం నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం గంగాధరా మండలంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. నాయకులతో కలిసి రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. బోయినపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కతేరపాక కొండయ్య, ప్యాక్స్ చైర్మన్ కిషన్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు అజ్జు,నాయకులు గింటి శంకర్,రమేశ్, కమలాకర్, కోటి తదితరులు ఉన్నారు.

బండి సంజయ్ నీకిది తగునా?

- న్యాయం చేయమంటే అనుచరులతో విమర్శలా
- ఎనిమిదేండ్లుగా మీరు చేసిందేముంది
- నేరెళ్ల బాధితుడు కోల హరీశ్

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 9: నేరెళ్ల సంఘటన తర్వాత మిమ్మల్ని నమ్మి మీవెంట నిలిస్తే తమపైనే ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని నేరెళ్ల బాధితుడు కోల హరీశ్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు బుధవారం సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ కమిషన్ నిర్వహించిన ప్రజాకోర్టు ఎస్సీ విశ్వజిత్ కంపాటితో పాటు బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని బాధితులకు న్యాయం చేయాలని సూచించిందన్నారు. ఎనిమిదేండ్లు గడుస్తున్నా ఎస్సీ కమిషనర్ రిపోర్టు రాలేదని వాపోయారు. ఈ విషయంపై బండి సంజయ్‌ని అనేక సార్లు అడగగా నేను చూసుకుంటానంటూ బండి సంజయ్ కాలం ఎల్లదీశారన్నారు. న్యాయం జరగడంలో జరుగుతున్న జాప్యంతో ఎస్సీ కమిషనర్ అమ్ముడుపోయిందని తమ ఆవేదన వ్యక్తం చేస్తే బండి సంజయ్ అనుచరుడు తనపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. బండి సంజయ్ తనకు పైసలు ఇచ్చాడంటూ ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కేటీఆర్ ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని, ఆర్థికంగా ఆదుకుంటామని, మూడు ఎకరాల భూమి ఇస్తానన్నా వద్దన్నది మీరు కాదా చెప్పాలన్నారు. చిల్లర వ్యక్తులతో మాపై విమర్శలు చేయిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. ఎనిమిదేండ్లు బండి సంజయ్ చెప్పిన విధంగా ప్రభుత్వంపై విమర్శలు చేశామన్నారు. న్యాయం చేయాలని అడిగితే ఇంతటి దిగజారుడు రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా బండి సంజయ్ ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవుపలికారు. ఈ సమావేశంలో పసుల ఈశ్వర్, కోళ్ల హరీశ్, పసుల రాజయ్య, కోళ్ల వినయ్ ఉన్నారు.

అనుమతి లేకుండా ఎలా..

- మురికి నీటి మళ్లింపు పనులపై అధికారులను నిలదీసిన భూ యజమానులు

వేములవాడ, ఏప్రిల్ 9 : పట్టణ గుడి చెరువులో మురుగు నీరు కలవకుండా దాదాపు రూ. 3 కోట్లలతో చేపడుతున్న మళ్లింపు పనులను బుధవారం భూ యజమానులు అడ్డుకున్నారు. భగవంతరావు నగర్ కాలనీకి ఆనుకొని ఉన్న గుడి చెరువు శిఖం భూములో నుంచి మళ్లింపు పనులను అధికారులు చేపడుతున్నారు. అయితే తమకు సమాచారం లేకుండా, ఇలాంటి నోటీసు కూడా ఇవ్వకుండా ఎలా తమ భూముల్లో నుంచి పనులు చేపడతారంటూ యజమానులు నిలదీశారు. తమకు అధికారికంగా స మాచారం ఇచ్చి, తగిన పరిహారం ఇచ్చిన పనులు చేపట్టాలని ఆందోళన దిగారు. అయితే కమిషనర్ అన్వేశ్ మాట్లాడుతూ, సంబంధిత అధికారులు సూచించిన ఎఫ్‌టీఎల్ భూ ముల నుంచి మాత్రమే తాము పనులు చేస్తున్నామని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాము పనులను ఆపబోమని యజమానులను హెచ్చరించారు. తమ సమాచారం లే కుండా పనులు చేస్తే అడ్డుకుంటామని భూ యజమాను కూడా అధికారులకు చెప్పారు. భూ యజమానులు లాల నర్సింగం, ఫసి యుద్దీన్, రామారావు, ఈర్లపల్లి రాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

చెక్ డ్యాంను పునర్ నిర్మించాలి

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 9 : సిరిసిల్ల మానేరువాగులో దెబ్బతిన్న చెక్ డ్యాంను పునర్నించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. ఈ మేరకు బుధవారం సిరిసిల్లలోని సాయిబాబా ఆలయం ప్రాంతంలో దెబ్బతిన్న చెక్ డ్యాంను ఈఎన్‌సీ శంకర్‌తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వెంటనే పునర్నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. మానేరు బ్రిడ్జి నుంచి సాయిబాబా ఆలయం వరకు మూడు కిలోమీటర్ల పొడవు కరకట్ట పనులనూ పునర్నించాలని ఆదేశించారు. నీటి పారుదలశాఖ ఈఈలు అమరేందర్‌రెడ్డి, కిశోర్ ఉన్నారు.

విలువల పెంపునకు రైస్ బకెట్

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 9 : విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే విలువల పెంపునకు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా చేసే రైస్ బకెట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మాస్టర్‌మైండ్స్ క్లస్టర్ ప్రిన్సిపాల్ శ్యామ్ తెలిపారు. బుధవారం అందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. రైస్ బకెట్ కార్యక్రమం ఉద్దేశం తల్లిదండ్రులను అనాథాశ్రమాలకు పంపే కల్చర్‌ను తగ్గించి తమతో ఉంచుకునేలా చిన్ననాటి నుంచే విలువలను నేర్పించేందుకు రైస్ బకెట్ కార్యక్రమాన్ని తీసుకున్నామన్నారు. దీనిలో భాగంగా చిన్నారులు ఇండ్ల నుంచి తలా కొంత బియ్యాన్ని తెచ్చి సుమారు క్వింటాలు బియ్యం జమ చేసి, అనాథ వృద్ధులకు పంపించే ఏర్పాటే రైస్ బకెట్ అన్నారు. వివేక రచయితల సంఘం అధ్యక్షుడు వాస రవేణి పరశురాములు, స్కూల్ ఇన్‌చార్జి ప్రవళిక, ఎంపీవో జోగం రాజు, ఈవో ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

స్వర్ణకారులకు చేయూతనివ్వాలి

ముస్తాబాద్, ఏప్రిల్ 9 : మండలంలోని గ్రామాల్లో కులవృత్తి (స్వర్ణకారుల)పై ఆదారపడి కుటుంబాలను పోషించుకుంటున్న వారి బతుకులు బంగారు, వెండి ధరలు పెరుగడంతో ఆగమ్యగోచరణంగా తయారయ్యాయని, ప్రభుత్వం చేయూతనిచ్చి ఆదుకోవాలని తహసీల్దార్ కార్యాలయంలో, పోలీస్‌స్టేషన్‌లో మండల స్వర్ణకారులు వినతిపత్రం అందజేసినట్లు మండల విశ్వాబ్రహ్మణ (స్వర్ణకారుల)సంఘం అధ్యక్షుడు చింతోజి బాలయ్య తెలిపారు. మురిగె నక్కప తాడి పండు పడినట్లు బంగారం, వెండి ధరలు ఆకాశానంటి పనిలేక ఇబ్బందులు పడుతున్న స్వర్ణకారులకు మండలంలో రాజస్థాన్ నుంచి వస్తున్న వ్యాపారులు బంగారం, వెండి ఆబరణాల దుకాణలు పెట్టడంతో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని అక్కడి వారికి దుకాణాలు ఏర్పాటుకు ఆవకాశాలిఇవ్వొద్దని కోరినట్లు సంఘం సభ్యులు తెలిపారు. స్వర్ణకారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమే

చందుర్తి,ఏప్రిల్09: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని సనుగుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముఖేశ్ అన్నారు. సనుగుల పాఠశాలలో ఉపాధ్యాయులుగా సేవలందించి బదిలీ పై వెల్లిన ఉపాధ్యాయులు మర్రిపల్లి సౌజన్య, ఆరపల్లి సునీత, లకావత్ రవి, విశ్వనాథ చారి లకు బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఇక్కడ మేకల పద్మ,న్యాతరి నాగమణి, చింతల హరిష్మా, నవ్య, మాదవి, రేగొండ సత్యనారాయణ, కిషన్ ఉన్నారు.

డీటీఎఫ్ నూతన కార్యవర్గం

కోనరావుపేట, ఏప్రిల్ 6: మండల డీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మామిడిపల్లి ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుల్తాన్ పాపయ్య, ఉపాధ్యాక్షులుగా శ్రీనివాస్, కవిత, ప్రధాన కార్యదర్శిగా ములుకుంట్ల శ్రీనివాస్, కార్యదర్శులుగా రాజేందర్, కమలాకర్, పద్మ, నర్సయ్యలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు దొంతుల శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల అడ్డగింత

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 9 : అభివృద్ధి పనుల కోసం కలెక్టర్ ఆదేశాలతో కొత్తగా పదిర రీచ్‌ను అధికారికంగా ప్రకటించి బుధవారం ఇసుక తీసేందుకు అనుమతించినప్పటికీ పదిర గ్రామస్తులు ట్రాక్టర్లను బుధవారం అడ్డుకున్నారు. వెంకటాపూర్ రీచ్ కారణంగా వివాదాస్పదం నెలకొనడంతో కొత్తగా పదిర రీచ్‌ను గుర్తించి సోమవారం అధికారిక రీచ్ గా ప్రకటించడంతో తహసీల్దారు సు జాత బుధవారం నారాయణపూర్, ర